# క్లైమాక్స్‌కు కల్తీనెయ్యి కేసు!

**-ఆ ఇద్దరికీ సిట్ కస్టడీ ముగింపు**

తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్త: లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగం కేసు దాదాపు క్లైమాక్స్‌కు చేరిందనేది తెలుస్తోంది. ఈ కేసు లో సిబిఐ సిట్ అధికారులు ఇప్పటికే అనేక కీలక ఆధారాలు రాబట్టడంతో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి.గత నాలుగురోజులుగా మాజీజిఎం సుబ్రమణ్యంను, కాంట్రాక్టర్ అజయ్‌కుమార్‌సుగంధిని కస్టడీకి తీసుకుని చేపట్టిన విచారణలో సర్వం గత బోర్డునేనని తేటతెల్లమైందని సమాచారం.ఇక కల్తీనెయ్యి కేసులో ఏడుగురు టిటిడి అధికారులు మాజీ జిఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు కల్తీ నెయ్యి వ్యవహారంలో కర్త,కర్మ,క్రియగా ఉన్నారనేది తేల్చారు. మాజీ జిఎం పేరూరు జగదీశ్వర్‌రెడ్డి, పి.వెంకటరామసుబ్రమణ్యం, పి.మురళీకృష్ణ(2024 సెప్టెంబర్‌లో తిరుపతి పోలీసులకు ఫిర్యాది), ఇలా వరుసగా టిటిడి ఎస్వీగోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాధరెడ్డి, డెయిరీ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ ఎం.మహేందర్, డాక్టర్ వి.వెంకటసుబ్రమణియన్, ఎం.విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్




బత్తులసురేంద్రనాథ్, డాక్టర్ కె.జయరాజారావులు నిందితులుగా పేర్కొంది. ఇప్పుడు వీరిలో నలుగురిని కీలకంగా గుర్తించి విచారణకు పిలవనుందనేది సమాచారం. వారిచ్చే కీలక వాంగ్మూలంతో ఈ కేసులో కొలిక్కి తీసుకువచ్చి సూత్రదారులైన దోషుల గుట్టురట్టుచేసేందుకు వేగంగా పావులు కదుపుతున్నారు. ఈ కేసులో 15కి క్లైమాక్స్‌కు తీసుకురావాలని సిట్ అధికారుల ఆలోచన.




# ఘోర రోడ్డు ప్రమాదం

**- మృత్యువడిలోకి చేరుకున్న 5 మంది జిల్లా వాసులు**
**- అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్డు ప్రమాదం**
**- ఎంపీ, ఎమ్మెల్యేలు సంతాపం**



మృతి చెందిన వంటవాడు దొరబాబు, నాగేశ్వరరావు, శ్రీకళాదేవి, శివశంకర్‌రెడ్డి, సునంద



చిత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా భద్రాచలం సమీపంలో శుక్రవారం తెల్లవారుజాము జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లాకు చెందిన 5 మంది ప్రయాణీకులు మృత్యుఒడి చేరుకున్నారు. చిత్తూరు నుండి మూడు రోజుల క్రితం విహారయాత్ర, దైవదర్శనాలకు వెళ్ళిన ఓ బస్సు శుక్రవారం తెల్లవారుజాము 4 గంటలకు అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా భద్రాచలంకు సమీపంలో చింతూరు–మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో అదుపుతప్పి లోయలో పడటంతో ఈ ఘటనలో మొత్తం 9 మంది మృతి చెందగా ఇందులో జిల్లాకు చెందిన 5 మందిని మృత్యువు కబళించింది. సంఘటనా విషయం తెలిసిన వెంటనే సిఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీ నుండి మృతి చెందిన వారి కుటుంసభ్యులకు సంతాపం తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు చిత్తూరులో మృతి చెందిన వారి ఇళ్ళ వద్దకు వెళ్ళి మృతి చెందిన వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు నుండి 35 మంది ప్రయాణీకులు ఇద్దరు డ్రైవర్లతో విఘ్నేశ్వరా ట్రావెల్స్‌కు చెందిన ఓ బస్సులో విహారయాత్రకు భద్రాచలం వెళ్ళారు. ఈ క్రమంలో భద్రాచలంలో దర్శనాలు పూర్తి చేసుకున్న భక్తులు అన్నవరంకు గురువారం రాత్రి బయలుదేరారు. బస్సు భద్రాచలంకు సమీపంలోని చింతూరు వద్ద మారేడుమిల్లి అటవీ ప్రాంతం చేరుకోవడంతో అక్కడ రహదారులు లోయల్లో వుండటంతో బస్సు ఒక్కసారిగా అదుపుతప్పింది. ఈ సమయంలో బస్సులో ప్రయాణీస్తున్న ప్రయాణీకులకు ఏం జరుగుతుంతో తెలియని పరిస్థితి నెలకొని హాహాకారాలు చేశారు. అంతలోనే బస్సు లోయలో పడిపోవడం, కొంతమంది ప్రయాణీకులు బస్సు నుండి లోయలోకి పడిపోవడం, మిగిలిన వారు బస్సులో ఇరుక్కుపోవడం జరిగింది. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు ప్రమాదం జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని మృతి చెంది చెల్లాచెదరుగా పడిన వారి మృత దేహాలను ఒక చోటకు చేర్చి ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంలో చిత్తూరు నగరానికి చెందిన ఇద్దరు మృతి చెందారు. చిత్తూరు గిరింపేట మరాఠా వీధికి చెందిన శ్రీకళాదేవి(64) మృతి చెందగా, తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త నాగేశ్వరరావు(68) మృతి చెందారు. అలాగే పలమనేరు పాతపేటకు చెందిన వైఆర్ శివశంకర్‌రెడ్డి(47), సునంద(40), తవణంపల్లి మండలం నరసింహపల్లికి చెందిన దొరబాబు(37)లు మృతి చెందారు. అలాగే ఈ ప్రమాదంలో తెనాలికి చెందిన శైలారాణి(64), శ్యామల(తిరుపతి), బెంగళూరు ఎంఎస్ రామాలయలం నగర్‌కు చెందిన కె.కావేరికృష్ణన్, బెంగళూరు కెఆర్ పురంకు చెందిన కృష్ణకుమారిలు ప్రమాదంలో పరలోకాలకు చేరారు. చిత్తూరు గిరింపేట మరాఠా వీధికి చెందిన నాగేశ్వరరావు ఇంటి వద్దకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు వెళ్ళి నాగేశ్వరరావు కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృత దేహాలను శీఘ్రంగా చిత్తూరుకు తరలించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీ నుండి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

**వంట పని కోసం వెళ్ళి మృత్యువు ఒడిలోకి:**

విహారయాత్రకు వెళ్ళిన వారికి రుచిగా వంట చేయడానికి వెళ్ళిన తవణంపల్లి మండలం నరసింహాపల్లి గ్రామంకు చెందిన దొరబాబు(37) అల్లూరి సీతారామ రాజు మన్యం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృత్యు ఒడి చేరాడు. దొరబాబు వంట వాడిగా పని చేస్తూ వివాహాలు, ఇతర శుభ కార్యక్రమాలకు రుచికరమైన వంట చేసేవాడు. ఈ క్రమంలో గత నాలుగు సంవత్సరాలుగా ఎక్కడైనా విహార యాత్రలకు వెళితే ప్రయాణీకులకు బయటి భోజనం పడకపోవడంతో వంట తయారు చేయడం కోసం నిర్వాహకులు దొరబాబును తోడుగా తీసుకెళ్ళేవారు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం చిత్తూరు నుండి బయలుదేరిన టూరిస్టు బస్సులో దొరబాబు యాత్రికులకు తన వంట రుచి చూపించడానికి వెళ్ళి మృతి చెందడంతో తవణంపల్లి మండలం నరసింమాపల్లి గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి.

## మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పరామర్శ

పలమనేరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అల్లూరు సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.శుక్రవారం తెల్లవారుజామున ఓ ప్రైవేటు ట్రావిల్ బస్సు లోయలో పడి 9మంది మందిదుర్మరణం చెందారు. మృతుల్లో పలమనేరు మునినారాయణవీధికి చెందిన సునంద, శివశంకరరెడ్డి అనే భార్య భర్తలు ఉన్నారు. మృతుల్లో చిత్తూరులో నివాసమున్న భార్య సునంద తల్లి కూడా మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల కుటుంబాన్ని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పరామర్శించారు. చిత్తూరుకు చెందిన ట్రావిల్ బస్సులో 36 మంది వారం రోజుల పాటు విహార యాత్రకు బయలు దేరారు. అరకు, బొర్రాగుహలు తదితర ప్రాంతాలు సందర్శించి తిరిగి వస్తుండగా భద్రాచలం రహదారిలో చింతూరు–మారేడుపల్లె వద్ద ప్రమాదవశాత్తు బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈదుర్ఘటనలో 9 మంది మృతిచెందగా మిగిలిన వారు గాయపడ్డారు. మృతదేహాలతో పాటు గాయపడ్డ వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్యభర్తలు మృతిచెందడంతో పలమనేరులో విషాదఛాయలు అలుముకున్నాయి. శివశంకర్‌రెడ్డి పలమనేరు వద్ద ఓ ప్రైవేటు ఫౌల్ట్రీ ఫామ్‌లో పనిచేస్తున్నాడు. భార్యభర్తలు సరదాగా విహార యాత్రకు వెళ్ళి మృత్యువాత పడడంతో కుటుంబీకులు, సన్నిహితులు భోరున విలపిస్తున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు ఉండగా తిరుపతిలో చదువుతున్నాడు. శవ పరీక్షల అనంతరం మృతదేహాలు పలమనేరుకు రావాల్సివుంది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ రూ. లక్షల వంతున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.




# హత్యకేసును ఛేదించిన శ్రీకాళహస్తి పోలీసులు

## ఆర్థిక లాభం కోసం దాడి... హత్య

శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగలో జరిగిన హత్యకు సంబంధించి శ్రీకాళహస్తి పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు.క్రైం సంఘటనలను ఛేదించటంలో దిట్టఅయిన టూటౌన్ పోలీసు సిఐ నాగార్జున్‌రెడ్డి డివైయస్‌పి నరసింహామూర్తి సూచనలతో కేసు వాస్తవాలను గుర్తించారు. నిందితుని సమర్థవంతంగా పట్టుకోవటంలో నాగార్జున్‌రెడ్డి తమ సిబ్బందితో బృందాలుగా ఛేదించారు. ఈ కేసును జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు,ఎఎస్‌పి రవిమనోహ రాచారిల సూచనలతో కేసును ఛేదించటానికి ఛాలెంజ్‌గా తీసుకున్నారు. సంఘటన జరిగిన 15రోజుల్లో నిందితుని గుర్తించి అరెస్టు చేసారు.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు మీడియాకు వివరించారు.గత నెల 27 వేకువ జామున పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో నివాసముంటున్న వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనంరెడ్డి తల్లిదండ్రులపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసారని ఈ సంఘటనలో జయమ్మ మృతి చెందగా ఆమె భర్త మహాదేవరెడ్డి గాయాలకు గురయ్యారు.ఈ సంఘనకు సంబంధించి జిల్లా ఎస్‌పి వివరించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఈ కేసు సంబంధించి ప్రధాన నిందితుడుగా సన్నిరెడ్డి రమేష్‌రెడ్డి(42)ని తొట్టంబేడు మండలం తంగేళ్ళ పాళెం గ్రామం వద్ద అదుపులో తీసుకున్నట్లు వివరించారు.ఆతని నుంచి నేరానికి సంబంధించిన సాక్షాలను బంగారు వస్తువులతో పాటు వెళ్ళటానికి వాడిన



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

ద్విచక్రవాహనాన్ని, హ్యాండ్ కట్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌సి వివరించారు. నిందితుడు రమేష్‌రెడ్డి ఎందుకు హత్య చేసాడో వివరించినట్లు తెలిపారు. రమేష్‌రెడ్డి హత్యకు గురైన జయమ్మకు సంబంధించిన పొలాల్లో పని చేస్తూ అప్పుల పాలైనట్లు దొంగతనానికి పాల్పడినట్లు అంగీరకరించినట్లు వివరించారు.గత నెల 26వ తేది రాత్రి ముఖానికి దుస్తులు కప్పుకొని హ్యాండ్ కట్టర్‌తో దాడికి పాల్పడినట్లు వివరించారు. ఆతనితో పాటు కారం పొడితో వచ్చినట్లు తమ విచారణలో తేలిందన్నారు. దాడి సంఘటనలో ప్రతిఘటనలోదంపతులపై కత్తితో దాడిచేసి జయమ్మ చేతికున్న రెండు బంగారు గాజులు, మెడలోని బంగారుచైనును దొంగలించినట్లు అలాగే ఆమె సెల్ ఫోన్‌ను కూడా తస్కరించనట్లు తమ విచారణలో నిందితుడు వివరించారు. ఈ కేసు ఛేదనలో టూటౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున్‌రెడ్డి, రూరల్ ఎస్‌ఐ నరసింహారావు,వెంకటేష్‌లు బుచ్చినాయుడు కండ్రిగ సిఐ తిమ్మయ్య వారి సిబందిని అభినందించారు.







# ప్రజల పక్షాన నిలబడేది ఎన్డీఏ కూటమి

**- దేశంలో నంబర్ వన్‌గా పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు - ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**




చిల్లకూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త: భారతదేశంలో నంబర్ వన్ గా ప్రజలకి సేవలు అందించే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం చిల్లకూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండలంలో ఉన్న 30 గ్రామ పంచాయతీల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు చెందిన పేదవారుని అధికారులు కార్యాల చుట్టూ తిప్పుకోకుండా సత్వరమే సమస్య పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఎక్కువ సమస్యలు ఉన్నాయని తర్వాత జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమం లోపల సమస్యలు పరిష్కరించాలన్నారు మండలంలో 1476 గృహాలు మంజూరై ఉన్నాయని ఇల్లు లేని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకోవాలంటే ఒక సెంటు భూమిని ఇచ్చే వారిని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుం దన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఇటీవల కోటి యాభై లక్షలతో సిసిఆర్ రోడ్లు ఏర్పాటు చేసే అందుకు నిధులు మంజూరైయ్యాయని అన్నారు అదేవిధంగా 27 స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేసారన్నారు. ఇటీవల దిత్వా తుఫాన్‌తో దెబ్బతిన్న రహదారులకు కూడా నిధులు మంజూరైనాయని త్వరలో రహదారులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలోని నియోజకవర్గంలో గ్రామాల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని వైసిపి గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఎక్కడ కూడా రహదార్యు ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే శ్రీనివాసులు, ఎంపీడీవో పి.గోపి, ప్రముఖ పారిశ్రామికవేత్త తానంక నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, కోట సతీష్, కందల అర్చన, గుండాలు లీలావతి, నెలటూరు సుప్రజ, ఉడతా శ్రీనివాసులు, కొండా రామచంద్రారెడ్డి, సూరనేని రామచంద్రరావు, నాయకులు ఓడూరు సత్యనారాయణరెడ్డి, ఉచ్చురూ వెంకటేశ్వర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, యశ్వంత్, మేఘనూరు వెంకటకృష్ణయ్య, మూగ శంకరయ్య, అన్న మునిశేఖర్, పచ్చ వెంకటేశ్వర నాయుడు, ప్రదీప్ నాయుడు, సర్పూర్ నాగేశ్వరావు నాయుడు, చిట్టేటి శ్రీనివాసులు, దాసరి శైలజ తదితరులు పాల్గొన్నారు.






## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శాంతిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** స్థానిక 132/33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా శనివారం శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల్లోని పది ఫీడర్లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని రెస్కో ఛైర్మన్ ప్రతాప్, డిఇ హిమ్మత్‌సాగర్ తెలిపారు. ఉదయం 8.30గంటలనుంచి మధ్యాహ్నం దాకా అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎస్టీయు కుప్పం డివిజన్ కన్వీనర్‌గా రాధాకృష్ణ



**శాంతిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** కుప్పం డివిజన్ ఎస్టీయు కన్వీనర్‌గా రాళ్లబూదుగూరు హెచ్‌ఎం రాధాకృష్ణ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా సోమాపురం హెచ్‌ఎం రవి ఎంపికయ్యారు. ఈసందర్భంగా వారు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటామోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉమాపతి, వీరభద్ర, చంద్రశేఖర్‌నాయుడు, ఆనంద్,వెంకటకుమార్, అశోక్ పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలసిన మండల నేతలు



**రామకుప్పం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడును రామకుప్పం, శాంతిపురం మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో జరుగుతున్న పార్టీ శిక్షణకార్యక్రమాలకు రామకుప్పం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, కామరాజు నాయక, శాంతిపురం అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్‌కుమార్, మంజునాథ్‌గౌడ్ హాజరయ్యారు. అనంతరం వారు ముఖ్యమంత్రిని కలిశారు. మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులనుసిఎంకు వివరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిఎం సూచించారని వారు తెలిపారు.

## మహిళా సమైక్య కార్యవర్గ సభ్యులకు శిక్షణ



**గుడుపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** స్థానిక మండల కార్యాలయంలో శుక్రవారం మహిళా సమైక్య కార్యవర్గ సభ్యులకు సిబిఎంసిఎల్‌ఎఫ్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. మహిళా సంఘాలబలోపేతం, ఆర్థికఅంశాలు, సహకార సంఘాల చట్టాలు, నాయకత్వ నైపుణ్యాలు, జీవనోపాధి కార్యకలాపాలపై మహిళలకుశిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం,ఎపిఎం గ్రీటా, సిసిలు నారాయణ, షమీమ్‌బీ,వెంకటస్వామి పాల్గొన్నారు.

## లైసెన్సులులేకుండా వాహనాలు నడపరాదు



**పెద్దపంజాణి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** వాహనదారులు లైసెన్సులులేకుండా వాహనాలు నడపరాదని ఎస్సై మారెప్ప పేర్కొన్నారు. శుక్రవారం సిబ్బందితో కలసి జాతీయ రహదారిలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. మితిమీరిన వేగంతో, మద్యం సేవించి వాహనాలు నడిపితేకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టీచర్లు నైపుణ్యాల మెరుగుకు చర్యలు

– కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** సాంకేతిక యుగంలో ప్రతి ఉపాధ్యాయుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్ నుండి శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓడిఐఎస్‌ఎల్ కార్యక్రమం అమలుపై విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ మౌళిక వసతులను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు సాంకేతికత ఆధారిత విద్య అందించడానికి రూపొందించబడిన కార్యక్రమమన్నారు. జిల్లాలో కుప్పం, పలమనేరు ప్రాంతాల్లో 7 మండలాల పరిధిలోని 22 పాఠశాలల్లో ఓఎస్‌ఎటి ఆర్థిక సహకారంతో రాష్ట్రీయ సేవా సమితి సంస్థ ఓడిఐఎస్‌ఎల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ పాఠశాలల్లో డిజిటల్ విభైడ్ తగ్గించడం, ఉపాధ్యాయులకు డిజిటల్ పరికరాలు, విద్యార్థులకు టాబ్లెట్లు, లెర్నింగ్ సాధనాలు, స్కూల్ పనితీరును డేటా ఆధారంగా అంచనా వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఎ పిఓ వెంకటరమణ, రాస్ ప్రతినిధి రమేష్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక ప్రజా దర్బార్



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించుటకు వేదికగా 'ప్రజా దర్బార్' ను ఏర్పాటు చేసామని శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బా ర్‌లో సమస్యలను ఎంఎల్‌ఏ వ్యక్తిగతంగా వచ్చిన ప్రతి బాధితుని వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వచ్చి న అర్జీల్లో అధిక భాగం భూ సమస్యలు ఉన్నాయి.అంతేకాక రాజీవ్ నగర్ సమస్య ఆయన దృష్టికి తెచ్చా రు.సమగ్ర సర్వే నిర్వహించామని త్వరలోనే ఖాళీగా ఉన్న ప్లాట్లను నిరుపేదలకు అందిస్తామని వివరించారు. ప్రజా వేదికలో ప్రజలు ఇచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. అంతేకాక పరిష్కారం కాకపోవటానికి కారణాలేమిటో వివరణ ఇవ్వాలని ఎంఎల్‌ఏ అధికారులకు సూచిం చారు.ప్రభుత్వ సేవలను వేగవంతం చేయాలన్నారు. ఇచ్చిన అర్జీల పరిస్థితి ఏమిటో బాధితులకు వివరణ ఇవ్వాలనిఎంఎల్‌ఏ అధికారులకు వివరించారు. ప్రజా సమస్యల పట్ల అలసత్వంను సహించమన్నారు.ప్రజల బాధలనుసత్వరంగా పరిష్కరించమే కూటమి ప్రభుత్వ లక్ష్యం కాబట్టి అధికారులు అలసత్వం వీడాలన్నారు.

## శివయ్య సేవలో అతిథి



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మాత్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి పందమలై కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరా లయం ప్రాశస్త్యంను వివరించారు. శుక్రవారం ఆమె రాగా వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ధర్మకర్తల మండలి సభ్యులు కోలా విశాలి ఆలయా ధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేద పండితులతోప్రత్యేకాశీర్వచనాలుఅందించారు.వారికిప్రోటోకాల్ఎఇఓమోహన్, ఎపిఆర్‌ఓ రవి పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై పోరాటానికి తుడా శ్రీకారం



**తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** తిరుపతిలోని తుడా కార్యాలయంలో ఎస్విఐ సిసి ఏఆర్ శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో తుడా సిబ్బందికి క్యాన్సర్ అవగాహన ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్‌రెడ్డి ,ఎస్‌విఐ సిసిఏఆర్ టాటా ట్రస్ట్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ తుడా సిబ్బంది సంక్షేమంతో పాటు,ప్రజారోగ్య పరిరక్షణను కూడా తుడా ముఖ్య లక్ష్యంగా తీసుకుంటుందని ఇలాంటి క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ కార్యక్రమాలను త్వరలో సాధారణ ప్రజలకు కూడా విస్తరించనున్నట్లు తెలిపారు. టాటా ట్రస్ట్ క్యాన్సర్ బాధితులకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. క్యాన్సర్ ఆసుపత్రి బృందం నుంచి డా. వెంకయ్య, పి.వి.హేమంత్ కుమార్, రమేష్, వినిత, లిజిత, రెడ్డి సునిత, అర్చన తుడా సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఐసిసి ఏ ఆర్ డైరెక్టర్ డా. పి. ప్రణీత్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని,ఆధునికసాంకేతికతతోప్రస్తుతంక్యాన్సర్‌చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని వివరించారు.తుడాకార్యదర్శి డా. ఎన్.వి. శ్రీకాంత్ బాబుతో పాటు ఇతర తుడా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రత నియమాలను పాటించండి



–హెల్మెట్ ధరించి వాహనాలనునడపండి –తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల

**తిరుపతి, డిసెంబర్ 12ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో వాహనదారులకు జరిమానా విధించడం పోలీసుల లక్ష్యంకాదని,అయితే రోడ్డుభద్రత నియమాలను పాటించేలా చూడటం ప్రధానమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, రోడ్డుభద్రత నియమాల ప్రాముఖ్యత, ప్రమాదాల నివారణ అంశాలపై విస్తృ తంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, టోల్‌గేట్లు, పెట్రోల్ బంకుల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. 15వతేదీ నుండి హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పట్టరని తెలిపారు. భద్రతలో భాగంగా వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్పీ లంకెలకోరారు.



**తిరుచానూరు మహిళ దుర్మరణం -విశ్రాంత గ్రంథాలయ అధికారిణిగా గుర్తింపు**

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్త:** అల్లూరుజిల్లా మారేడుమిల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డుప్రమాదంలో మృతుల్లో తిరుచానూరుకు చెందిన మహిళ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బస్సు బోల్తాపడిన ప్రమాదంలో బస్సులో తిరుచానూరు టెలిఫోన్‌కాలనీకి చెందిన విశ్రాంత గ్రంథాలయ అధికారిణి శైలజారాణి(64)గా పోలీసులుతెలిపారు.ఆమెతోబాటువెళ్లినరామస్వామిపిళ్ళైదంపతులుక్షత గాత్రులైఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు సమాచారం. ఈ సమాచారం అందుకున్న టెలిఫోన్‌కాలనీ వాసులుదిగ్భ్రాంతికిగురయ్యారు.విషాదం అలముకుంది.

## కూటి కోసం వెళ్ళి... అనంత లోకాలకు...



–మారేడుమిల్లి ప్రమాద ఘటనలో తవణంపల్లె వాసి మృతి

**తవణంపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** పొట్టకూటి కోసం వంట మాస్టర్‌గా వెళ్ళి అల్లూరి సీతారామరాజు జిల్లా భద్రాచలం వద్ద మారేడుమిల్లి దట్టమైన అటవీ ప్రాంతం వద్ద జరిగిన ఘోర ప్రమాద దుర్ఘటనలో తవణంపల్లె మండలం నల్లిశెట్టిపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే... మండలంలోని నల్లిశెట్టిపల్లె గ్రామానికి చెందిన దొరబాబు(35) అనే వ్యక్తి వంట మాస్టర్‌గా జీవనం సాగిస్తున్నాడు. గ్రామాల్లో జరిగే శుభ కార్యాలకు, ట్రావెల్స్‌లో విహార యాత్రలకు వెళ్లే సమయంలో వారి వెంట వంటమాస్టర్‌గా వెళుతుంటారు. ఈనేపథ్యంలో చిత్తూరు నుండి యాత్రకు బయలు దేరిన శ్రీవిఘ్నేశ్వర ట్రావెల్స్‌లో యాత్రికులకు వంట చేయడానికి ఒప్పందం కుదుర్చుకుని గత మూడు రోజుల క్రితం చిత్తూరు నుండి యాత్రికులతో కలసి బయలు దేరి వెళ్ళాడు.యాత్రికులు భద్రాచలం నుండి అన్నవరం వెళుతుండగా శుక్రవారం వేకువజామున సుమారు 4 గంటలకు ఈట్రావెల్స్ బస్సు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది. ఈదుర్ఘటనలోతొమ్మిది మంది యాత్రికులు అక్కడిక్కడే మృతి చెందినట్లు అధికార వర్గాలు ప్రకటించాయి. ఇంటికి పెద్దదిక్కు అయిన దొరబాబు మృతి చెందడంతో భార్య పిల్లలు భోరున విలపిస్తున్నారు.

## కాణిపాకం ఆలయానికి అంబులెన్స్ విరాళం



**కాణిపాకం,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారు నూతన ఆంబులెన్స్‌ను శుక్రవారం విరాళంగా అందజేశారు. కాణిపాకం ఆలయ దర్శనార్థం దేశ, విదేశాల నుండి భక్తులు ప్రతి రోజూ వేలాదిగా తరలివస్తుంటారు. ఈనేపథ్యంలో భక్తులకు ఏదైనా అత్యవసర వైద్యసేవలు కావాలంటే ప్రభుత్వ 108 అంబులెన్స్‌లపై ఆదార పడాల్సి వస్తోంది.దీనితో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకుని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారు సుమారు 20 లక్షల రూపాయలు విలువగల అధునాత వసతు లతో కూడిన అంబులెన్స్‌ను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈమేరకు నూతన అంబులెన్స్‌కు ఆలయం వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా దేవస్థానం ఛైర్మన్ వి.మణినాయుడుకు అందజేశారు. రీజినల్ మేనేజర్ విష్ణుచరణ్, కాణిపాకం బ్రాంచి మేనేజర్ శ్రీనాథ్, ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు,ధనపాల్,సీఎఫ్ఓనాగేశ్వరరావు,సూపరెండెంట్‌లువాసు,కోదండపాణి,బ్యాంకుసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ :ఎమ్మెల్యే



**ఐరాల, నవంబర్ 28 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ఐరాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమంను నిర్వహించి మండలంలోని ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. ఈమేరకు మండల ప్రజల నుండి వివిధ సమస్యలపై 90 వినతిపత్రాలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఐరాల, తవణంపల్లె మండలాల టీడీపీ అధ్యక్షులు హరిబాబునాయుడు, వెంకటేశ్వర చౌదరి, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, పోల్ మేనేజ్‌మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్‌బాబు, జడ్పీటీసీ సుచిత్ర కన్నయ్యనాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు శేషాద్రినాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి దేవాజి, తహశీల్దార్ లోకేశ్వరి,ఎంపీడీఓ చంద్రశేఖరెడ్డి,బంగారుపాళ్యం ఏఎంసీ వైస్ ఛైర్మన్ సుధాకర్, కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్ర తినిధులు పాల్గొనా న్నరు.

## ఆవుకు నష్టపరిహారం చెల్లింపు



**తవణంపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండలంలోని వెంగంపల్లె గ్రామ సమీపంలో చిరుతపులి దాడిలో మృతి చెందిన పాడి ఆవుకు సంభందించి బాధిత రైతుకు అటవీశాఖ అధికారులు శుక్రవారం నష్టపరిహారం చెక్‌ను అందజేశారు. వెంగంపల్లె గ్రామానికి చెందిన టి.శాంతమ్మ అనే రైతు చెందిన పాడి ఆవును గ్రామ సమీపంలోని కోన వద్ద నున్న వ్యవసాయ పొలం వద్ద కట్టివుంచగా గత నెల 15న చిరుతపులి దాడి చేసి చంపితిన్న విషయం విధితమే. ఈమేరకు బాధిత రైతులకు అటవీశాఖ అధికారులు నష్ట నరిహారం చెక్‌ను పంపిణీ చేశారు. బీట్ ఎఫ్ఎస్ఓ మోహన మురళి, ఎఫ్‌బిఓలు జబీల్లా, మనోజ్‌కుమార్‌లు బాధిత రైతు శాంతమ్మకు 20 వేల రూపాయలనష్ట పరిహారం చెక్‌ను అందజేశారు.

## చెంగనపల్లెలో చిరుత పులి దాడిలో పాడి ఆవు మృతి



**ఐరాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఐరాల,తవణంపల్లె మండలాల్లో గత నెలన్నర రోజులుగాచిరుతపులి దాడులు కొనసాగుతున్నాయి, ఈ మండలాల్లో పలు గ్రామాలకు చెందిన రైతుల పాడిఆవులు చిరుతపులి దాడుల్లో బలవుతున్నాయి. శుక్రవారం పట్టపగలు వేత కోసం గ్రామ సమీపంలోని చెరువువద్ద వదిలిపెట్టిన పాడిఆవుపై చిరుతపులి దాడిచేసి చంపేసింది. ఈవిషయాన్ని గుర్తించిన బాధిత రైతు అటవీశాఖ అధికారులకు సమాచార మివ్వడంతో స్థానిక అటవీశాఖ డీఆర్వో రాకేష్‌కుమార్, ఎఫ్‌బిఓలు లావణ్య, శ్రీదేవి, నిశ్చలకుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి ఆవు కళేబరానికి పశు వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించారు.ఈసందర్భంగా సంఘటనా స్థలంలో చిరుతపులి పాదముద్రలను అటవీశాఖాధికారులు సేకరించారు. మండలాల్లోని అటవీ సరిహద్దు గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వాటర్ షెడ్ ఛైర్మన్ ప్రభాకర్‌కు ఘన సన్మానం



**కల్లూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** పులిచెర్ల మండలంలో వాటర్ షెడ్ ఛైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధి లో రైతులకు నీటి నిలువ వలన రైతులకు ఉపయోగపడే ప్రయోజనాలను వివరించి అలాగే వాటర్ షెడ్ ఛైర్మెన్ ప్రభాకర్‌ని అధికారులు, సిబ్బంది సన్మానిం చారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన పుంగనూరు ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ అధికారులు, మండల నాయకులు కుమార్ రెడ్డి, సింగల్ విండో ఛైర్మెన్ లెక్కల ధనంజయ నాయుడు, బండ్ల రమేష్, వాటర్ షెడ్ వైస్ ఛైర్మెన్ ప్రకాష్ నాయుడు, మెంబర్లు దాముదరం, సురేఖ, వెంకటముని, మని పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంపొందించేందుకు వాటర్ షెడ్ పథకం.



**సోమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం భూగర్భ జలాలను పెంపొందించేందుకు వాటర్ షెడ్ పథ కం ద్వారా పలు పథకాలను ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ ఈశ్వ రయ్య అన్నారు. వాటర్ షెడ్ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం హై స్కూల్ మైదానంలో వాటర్షెడ్ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ప్రభాకర్ ఎంపీటీసీ పద్మావతమ్మ పిఓ శోభారాణి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ సందర్భంగా జేఈ వెంకట ముని వాటర్ షెడ్ పథకం ద్వారా నాలుగు సంవత్సరాలలో చేపట్టిన పనుల వివరాలు గుర్చి తెలియజేశారు కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ వాటర్ షెడ్ కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు

## నేడు కుప్పం మండల మీట్

**కుప్పం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండల సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30గంటలకు స్థానిక మండల కార్యాలయంలో జరుగుతుందని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశానికి ఎంపికైన ప్రజాప్రతినిధులు,అన్నిశాఖలఅధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

## కుప్పంలోనే ఉద్యానవనశాఖ ఎ.డి.కార్యాలయం



**కుప్పం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఉద్యానవన శాఖ ఎ.డి.కార్యాలయంను కుప్పంలో ఏర్పాటుచేశారు. స్థానిక పాత ఆర్‌అండ్‌బి కార్యాలయంలో ప్రస్తుతం ఎడి కార్యాలయం కొనసాగిస్తున్నారు. ఇదివరకు ఎడి కార్యాలయం బంగానత్తంవద్ద గల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఉండేది. ప్రస్తుతం రైతులకు ఉపయుక్తకరంగా పట్టణం లోనే పాత ఆర్‌అండ్‌బి కార్యాలయ భవనాలు ఖాళీ కావడంతో అక్కడ ఎడి కార్యాలయం ఏర్పాటుచేశారు.

## రక్తదాన శిబిరంకు విశేష స్పందన



**కుప్పం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** కుప్పం లయన్స్‌క్లబ్, ఏరియా ఆస్పత్రి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంకు విశేష స్పందనలభించిందని లయన్స్ క్లబ్ సలహాదారు మహేష్ అంబా తెలిపారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు, యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు.అనంతరం వారికి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, విశ్వనాథ్, శ్యామలాదేవి, హరిప్రియ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుదర్శన్, కార్యదర్శి శివతేవర్, ఉపాధ్యక్షుడు పిజి సెల్వం, డైరెక్టర్ సెందిల్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వైసిపిలో చేరిన మాజీ ఎంపిపి

**పలమనేరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె మండలం లక్కనపల్లెకు చెందిన మాజీ ఎంపిపి శ్రీనివాసులురెడ్డి వైసిపలో చేరారు. ఈయన గతంలో టిడిపిలో వుంటూ ప్రముఖుడుగా వెలుగొందారు. ఎంపిపిగా వుంటూ బైరెడ్డిపల్లె రాజకీయాలను శాశించారు. ఐతే 5 ఏళ్ళ క్రితం టిడిపిలో వర్గ విబేధాల కారణంగా పార్టీకి దూరమయ్యారు. అప్పటి నుండి రాజకీయాలుకు దేరంగా వున్న ఈయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో ఈ నెల 11న వైసిపిలో చేరారు. బైరెడ్డిపల్లెకుచెందినవైసిపినాయకుడుమొగసాల క్రిష్ణమూర్తి చొరవతో ఈయన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు

– మృతుల కుటుంబాలకు అండగా వుంటాం– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



**చిత్తూరురూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** అల్లూరి జిల్లాలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంలో చిత్తూరు వాసులు మృతి చెందడంపై ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేసారు. శుక్రవారం ఉదయం గిరింపేట మరాఠీవీధిలోని మృతుల నివాసాల వద్దకు వెళ్లి బంధువులను పరామర్శించి వారికి అక్కడ అధికారులు, పోలీసులతో మాట్లాడామని ధైర్యం చెప్పారు. అలాగే నగరానికి చెందిన మరో మహిళ శశికళ మృతి చెందిందని, వారి అబ్బాయి అమెరికాలో వుండగా సమాచారం అందించామని తెలిపారు. ప్రమాదం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రిలోకేష్ తక్షణమే స్పందించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందేలా ఆదేశాలు ఇచ్చారని, హోంమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారనీ మెరుగైన చర్యలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యకార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ

– 32వ డివిజన్ టిడిపి మహిళా అధ్యక్షురాలు



**చిత్తూరురూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ నియోజకవర్గంలో ఎలాంటి ఒత్తిడులకు తల్గొకుండా అభివృద్ధిపనులు చేపడుతూ, పేదలను అన్నివిధాలుగా ఆదుకొంటున్నారనీ, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తన వంతు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు, జాతీయ బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు వేకువ జామున చలిని సైతం లెక్క చేయకుండా పారిశుధ్య పనుల్లో నిమగ్నంగా కావడంతో చలికి పగుళ్ల ఏర్పడుతున్నాయని, వీటిని గుర్తించిన తాను వారికి కొబ్బరి బాటిల్, సబ్బులను అందజేయడం జరిగిందనీ, ఇకపై ప్రతినెల వారికి అందించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా చిత్తూరు నియోజకవర్గాన్ని తరతరాలుగా పట్టిపీడిస్తున్న ట్రాఫిక్ సమస్య రూపుమాపడం కోసం ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా తనదైన శైలిలో రహదారుల విస్తరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూతన రహదారులను వేస్తున్నారనీ, నియోజకవర్గ రూపురేఖలు మార్చడానికి అభివృద్దిపనులు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, శానిటేషన్ మేస్త్రీ దాము, టిడిపి నాయకులు త్రిమూర్తినాయుడు, రవికుమార్, మురళీ, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా ఓంశక్తి ఆలయంలో పటం పూజ



**చౌడేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** స్థానిక పరికిదొన మార్గంలోని సంతగేటు వద్ద నూతనంగా నిర్మితమైన ఓంశక్తి ఆలయంలో అమ్మవారి పటం పూజను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే గురుశక్తి, వేదపండితుల ఆధ్వరనయంలో కళశస్థాపన జరిగింది. అనంతరం అమ్మవారి చిత్రపటానికి విశేష పూజలు గావించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన వారందరికీ నిర్వాహకులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఓంశక్తి అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## సమిష్టి కృషితో సత్ఫలితాలు : డిపిఓ సుధాకర్



**చౌడేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించవచ్చునని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ అన్నారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో స్వామిత్వ సర్వేపై అధికారులతో సమీక్షించారు. పంచాయతీల పరిధిలో సర్వేలు సజావుగా నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా గ్రామకంఠాలకు సంబంధించిన సర్వేను పగడ్బంధీగా చేపట్టి కలెక్టర్‌కు నివేదించాలన్నారు. పంచాయతీల్లో ఇంటిపన్నుల వసూళ్ళు నెలలోపే కట్టించుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి, ఎఓ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## శక్తిస్వరూపిణీకి రాహుకాలాభిషేకం



**బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 12 ప్రభాతవార్త** శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలమనేరు నవీన్‌కుమార్ అతని మిత్రబృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

–ఆర్థిక సాయమందించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి చెందడంతో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయమందించాడు. తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. అయితే అతను ఈనెల 11న అక్కడే మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకొన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి మట్టి ఖర్చులకు గాను రూ. 20వేలను నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందించాడు. వైకాపా మండలాధ్యక్షుడు గౌడప్పగారి నాగభూషణరెడ్డి, ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు రుక్మిణమ్మ, జంగాలపల్లి రమణ, హరి, కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన



పి.కొత్తకోట పై ఓవర్‌ను పరిశీలించిన తహసిల్దారు

**పూతలపట్టు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** పి కొత్తకోట పై ఓవర్‌ను సందర్శించిన తహసిల్దారు రమేష్ బాబు, పూతలపట్టు సీఐ గోపి చిత్తూరు–తిరుపతి జాతీయ రహదారిపై కొత్తకోట రైల్వే వంతెన వద్ద వర్షపు నీరు చేరిపోవడంపై పూతలపట్టు తాసిల్దారు సిఐ శాశ్వత జాతీయ రహదారి అథారిటీకి సంబంధించిన వారితో శుక్రవారం సందర్శించారు. వంతెనలో మీరు అధికంగా చేరిపోవడం వలన చిన్న వాహనాలైన కార్లు మరియు ద్విచక్ర వాహనాలు మునిగిపోవడం వంతెన పక్కన ఉన్న చవటపల్లి ప్రజలు తమ పనిలోకి వెళ్లాలంటే ఆ నీటిలో వెళ్ళడానికి అసౌకర్యంగా భావిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారమకై సందర్శించడం జరిగి రోడ్డు అథారిటీస్ ఆఫ్ నేషనల్ హైవే వారితో చర్చించారు.

## ఈనెల 21న జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం



**తవణంపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండలంలో ఈనెల 21న జరుగనున్న జరిగిన జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని మండల వైద్యాధికారులుడాక్టర్‌ప్రియాంక, డాక్టర్ మో హన్‌వేలు, డాక్టర్ కేశవ నారాయణలు అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో మండలంలోని వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ జ్ఞానశేఖర్, పీహెచ్ఎన్ జీవకళ, సూపర్‌వైజర్లు రాజశేఖర్, రెడ్డెమ్మ, గోపి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జి.నాగరత్నం,లావణ్య,ఆరోగ్యకార్యకర్తసుబ్రమణ్యంరెడ్డి,వైద్యసిబ్బంది,ఆషావర్కర్లు, ఎంఎల హెచ్‌పీలు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన వైకాపా కార్యకర్తలు

**రామకుప్పం, డిసెంబర్12 ప్రభాతవార్త :** మండలంలోని ముద్దనపల్లికి చెందిన పలువురు వైకాపా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం , పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు పార్టీ కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ పార్కును ప్రారంభించారు. కార్య క్రమంలో నేతలు వెంకటేష్,కృష్ణనాయక్, విశ్వనాథ్, నాగభూషణం, రఘు, బాలు, వెంకటాచలం, మురళి,త్యాగరాజు పాల్గొన్నారు.

## 16 నుంచి ధనుర్మాసం పూజలు: గొబ్బెమ్మ దర్శనం



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఉదయం నుంచి ధనుర్మాసం పూజలు, సేవలు, ప్రతి రోజూ పట్టణంలో గౌరమ్మ దర్శనం మొదలు కానుంది.ఈ నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ధనుర్మాసంలో ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పుర ప్రదర్శన జరపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గ్రామోత్సవం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. అమ్మవారు గ్రామోత్సవంతో తిరిగి ఆలయంలోనికి ప్రవేశించిన తరువాతనే అభిషేకాలు నిర్వహించుటకు వీలుంటుంది. ఇందుకు తగ్గట్టు అభిషేకాల సమయాలను కూడా మార్చారు.ప్రతి నెల ఆలయంలో ధార్మిక కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్నారు.స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆలయ ఇఒ డి.బాపిరెడ్డిస్థానిక సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో ధార్మిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

***దర్శన వేళల్లో మార్పులు:***

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఒ ఇఒ డి.బాపిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళ వాయిద్యాలు, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం,(సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం,(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30గంటలకు ఉచ్చికాల అభికేం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

***జనవరి 3న ఆరుద్ర:***

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేకాల్లో శివయ్య జన్మదిన నక్షత్రం సందర్భంగా నిర్వహించే అభిషేకాన్ని అరుద్రాభిషేకం అంటారు.ఈ అభిషేకం జనవరి 3న నిర్వహించనున్నట్లు వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యేకు చోడవరం గ్రామస్తులు ఫిర్యాదు



**తొట్టంబేడు డిసెంబర్ 12 ప్రభాతవార్త** ప్రభుత్వం పేదవాళ్లకు పంపిణీ చేసిన భూ పంపిణీలో ఇద్దరు బీసీ మహిళలకు పట్టా పాస్ పుస్తకాలు అందజేశారు.అన్ని రికార్డులు వాళ్ల పేరు మీద ఉన్నప్పటికీ అదే గ్రామ దళితవాడకు చెందిన సుధాకర్ ఆ భూమిని ఆక్రమించుకుని ఇది తమ భూమంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి తెలియజేసి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందిన బి సుజాత భర్త నాగరాజు పేరుమీద సర్వేనెంబర్ 250/2 లో విస్తీర్ణం 1:50 సెంట్లు, కే వెంకటసుబ్బమ్మ భర్త కే. అంకయ్య పేరుమీద సర్వే నెంబర్ 250/5లో విస్తీర్ణం 1:50 సెంట్లు చొప్పున భూ పంపిణీలో వీళ్ళ పేర్ల మీద ప్రభుత్వం డీకే టీ భూమి పంపిణీ చేశారు. వాళ్ల ఈ పాస్ పుస్తకాలపై బ్యాంకులో రుణాలు కూడా తీసుకుని ఉన్నారు. ప్రభుత్వం అందజేసే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకంలో కింద వచ్చే నగదు కూడా వారి బ్యాంకు ఖాతాల్లోని పడుతుంది. అన్ని రికార్డులు ఉన్నప్పటికీ కులం అడ్డం పెట్టుకుని తమ భూమి లోకి రానీయకుండా దౌర్జన్యం చేస్తున్నాడని ఎమ్మెల్యే ముందు వారు మొరపెట్టుకున్నారు. 15 రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రెవెన్యూ అధికారులకు అర్జీలను అందజేసి పరిశీలించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా వర్ధంతి వేడుకలు

**శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ పసుపులేటి



సుబ్బరామ దాసు 123వ జయంతి సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఎండీవో శివప్రసాద్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వతంత్ర సమరయోధుల సంక్షేమ భవనము నందు గల సర్దార్ పసుపులేటి సుబ్బరామ దాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన యొక్క విరోచిత పోరాట పటిమ గురించి స్వారించుకున్నారు. సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోలా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులను రేపటి తరాలకు వారి ప్రతిభను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎం.జి బాలాజీ,సిద్దులు గారి ప్రసాద్, ఉప్పు కృష్ణయ్య,పోలీ సుజాతమ్మ ,కోలా సంగీతారావు,నరేంద్ర, గిరిర,చైతన్య ,జనార్ధన్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**శ్రీకాళహసి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని న్యాయవాదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ గురించి ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన హెల్త్ అండ్ వెల్నెస్ గురించి మెడికల్ సూపరింటెండెంట్ మురళికి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గుమ్మల రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ బాబు, అరుణ్ ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** ఈనెల 13 న (శనివారం)జాతీయ లోక్ అదాలత్ కక్ష దారులు,న్యాయవాదులన్ని శాఖ అధికారులకు ఉపయోగించుకోవాలని 12వ అదనపు సివిల్ జడ్జ్ శ్రీనివాస నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ప్రీ లిటికేషన్ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## విగ్రహా ఆవిష్కరణకు తరలి రండి



**శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 12 ప్రభాత వార్త** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి భారీ సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మండల అధ్యక్షులు బాగేతి వెంకటేష్, సీనియర్ నేతలు రాఘవులు నాయుడు, ముప్పాళ్ళ కుమార్ నాయుడు, తిరుపాలు నాయుడు, కంటిపూడి విజయ్, సురేష్, డీ. నారాయణ, కె.కృష్ణయ్య, బి.శివ, పి.మనోహర్, పి.నరేంద్ర,జనార్ధన్‌రావు,మల్లిఖార్జున,మురళి,శివ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు అదృశ్యం

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్త:**

తిరుపతినగరంలో నూతన వధువు అదృశ్యమైంది. ఈ సంఘటన శుక్రవారం తెలిసింది. ఈస్టుపోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పదిరోజుల క్రిందట పెళ్ళయింది. అయితే నూతన వధువు ఎలా అదృశ్యమైందనేది పోలీసులు కేసునమోదు చేశారు.

## హత్య చేసి పూడ్చిపెట్టిన మృతదేహం వెలికితీత.





**చంద్రగిరి,డిసెంబర్ 12ప్రభాతవార్త:** తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో ఓ వ్యక్తిని హత్య చేసి పూడ్చిపెట్టిన మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం వెలికి తీశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నవంబర్ నెలలో మదనపల్లి యువకుడు నరసింహులు హత్యకు గురయ్యాడు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం సమీపంలో అటవీ ప్రాంతంలో హత్య చేసి పూడ్చి పెట్టిన మృతదేహాన్ని శుక్రవారం వెలికి తీశారు. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానం తో నరసింహులు పై నాగరాజా కక్ష పెంచుకున్నాడు. నాగరాజ, అతని స్నేహితులు ముదిరాజ్ మరి కొందరితో కలిసి మాయ మాటలతో మదనపల్లి నుండి మంగాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి నర్సింహులు ను హత్య చేశారు. నర్సింహులు భార్య విజయలక్ష్మి ఫిర్యాదుతో మదనపల్లి రూరల్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో ఫోన్ కాల్స్ ఆధారంగా నాగరాజును పట్టుకోవడంతో నాగరాజ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నరసింహులను హత్య చేసి పాతిపెట్టిన ప్రాంతానికి నిందితులను తీసుకువచ్చి వారి సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసారు .తహశీల్దార్, మదనపల్లి రూరల్ సిఐ, ఎస్సై సమక్షంలో వెలికి తీసి పంచనామా నిర్వహించారు. మృతదేహానికి ప్రభుత్వ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి బంధువు లకు అప్పగించారు.

## తలసేమియా వైద్య పరిశోధనలపై ముగిసిన కార్యశాల



**తిరుపతిహెల్త్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బహుళ విభాగాల పరిశోధన కేంద్రం, శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలో ఒక్కరోజు తలసేమియా వైద్య పరిశోధనల పై జరిగిన కార్యశాల శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యశాలను ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు ఎం ఆర్ యు సహనోడల్ ఆఫీసర్, వైస్ ప్రిన్సిపాల్. డాక్టర్. ఎం. వెంకటేశ్వర్లు, బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్, డాక్టర్. పద్మావతి, సైకియాట్రీ విభాగధిపతి, ఎంఆర్‌యు శాస్త్రవేత్తలు డా. మధుసూదన్ డాక్టర్ రేఖ ప్రారంభించారు. ఈ కార్యశాల ప్రధానంగా హిమోగ్లోబినోపతి (తలసేమియా) అనుజన్య సంబదిత వ్యాధి నిర్ధారణకు ఉపయోగపడుతుంది అని ప్రిన్సిపాల్ డా. జి రవి ప్రభు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్ మాధవి లత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ అందజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్, శాస్త్రవేత్తలు, డాక్టర్ రేఖ, ఎంఆర్‌యు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం

**పుత్తూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో తమిళ కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 10వ సంవత్సరం కార్తీక లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం కార్తీక లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పిండి దీపాలు పెట్టారు.దేవస్థానం పాలకమండలి కార్య నిర్వహణ అధికారి శివసేవకులు పాల్గొన్నారు.

## ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ పుత్తూరు తాలుకా ఎన్నికలు



**పుత్తూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ తిరుపతి జిల్లా ఛైర్మన్ ఎస్.సురేష్ బాబు ఆదేశాల ప్రకారం పుత్తూరు లోని పెన్షనర్ అసోసియేషన్ భవనంలో కోలాహలంగా నిర్వహించారు. ఈ ఎన్నికలకు తిరుపతి తాలూకా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు ఎన్నికల అధికారిగా, తిరుపతితాలూకాకార్యదర్శి బి.లలిత్‌కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా కన్వీనర్ సి.రఘు పరిశీలకులుగా వ్యవహరించారు. పుత్తూరు తాలూకా అధ్యక్షులుగా ఇ.శశిధర్‌రెడ్డి, సహాధ్యక్షులుగా పి.లోకనాథం, ఉపాధ్యక్షులుగా ఎం.చలపతి నాయక్, ఏ.త్యాగరాజు, ఐ.విజయకుమార్, కె.శివయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం.సుభాషిణి, కార్యదర్శిగా టి.కె.రాజీవ్, కార్య నిర్వాహక కార్యదర్శిగా ఇ.మురళి, సంయుక్త కార్యదర్శులుగా ఎస్. మునికృష్ణయ్య, బి.అనిల్‌కుమార్, పి.ఇద్రైతుల్లా, డి.రామయ్య, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎం.సో నియా, కోశాధికారిగా ఏం.శశికుమార్,డీఈసీ మెంబరుగా డి.హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిం చారు. వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.భారీ సంఖ్యలో పుత్తూరు తాలూకా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాల్య వివాహంపై ప్రచార కార్యక్రమం

**పుత్తూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** పుత్తూరు మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్య వివాహాల అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. బాల్య వివాహాల కారణంగా కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు. మండలంలోని అన్ని జడ్పీహైస్కూళ్ళలో బాలలహక్కుల గురించి పోటీ పరీక్షల నిర్వహించి బహుమతులను ఎంఈవో తిరుమలరాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఐసీడీఎస్ ఇన్‌చార్జి, సీడీపీవో సంధ్య, సూపర్‌వైజర్ శ్రీదేవి, అనిత, జీఎంఎస్‌కే ఇంధుమతి,రెడ్డి లీలాసాయి, టాటా ట్రస్టు కో–ఆర్డినేటర్ సంతోషి, జిల్లా బాలల రక్షణ కౌన్సిలర్ జ్యోతిశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నష్టపరిహారం అందాలి

### – తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకో



**కేవీబీ పురం, డిసెంబరు 12 ప్రభాతవార్త:** రాయలచెరువుల వరద బాధితులకు నష్ట పరిహారం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని శుక్రవారం కేవీబీ పురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాయల చెరువు కట్ట తెగిపోవడంతో కళత్తూరు దళితవాడ వాసులు పూర్తి స్థాయిలో నష్టపోయారని జిల్లా యంత్రాంగం మాకు అందరికి నష్ట పరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, కానీ నష్ట పరిహారం బాధితులకు అర్హులుగా ఉండి అనర్హులు పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం మాకు రాలేదని సుమారు 35 రకాలుగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదికలు ఇచ్చిన ప్రకారం రాలేదని వాపోయారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్ లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వరద బాధితులు, మహిళలు పాల్గొన్నారు.

## వికలాంగులను చిన్న చూపు చూడడం తగదు : ఎస్ఐ



**విజయపురం, డిసెంబరు 12 ప్రభాతవార్త:** వికలాంగులను చిన్న చూపు చూడడం తగదని ప్రతి ఒక్కరు గమనించాలని విజయపురం ఎస్ఐ మహేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం విజయపురం వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన ఎంపీపీ లక్ష్మిపతి రాజు తరపున మునిభాస్కర్ రాజు మాట్లాడుతూ ఎంపీపీ వికలాంగుల సంక్షేమానికి తనవంతు సహాయంగా 10 వేలు అందిస్తానని తెలిపారు. అనంతరం మండల మహిళా అధ్యక్షురాలు కొనబోషణ అమ్మ 2 వేలు, కైలాసం యాదవ్ వెయ్యి, స్వామినాథన్ వెయ్యి రూపాయలు వికలాంగుల సంస్థకు అందించారు. మండల వికలాంగుల కమిటీ సభ్యులు భాస్కర్‌నాయుడు కోరిక మేరకు వికలాంగుల భవన నిర్మాణానికి తమవంతు సహాయం అందిస్తామని పలువురు ఈ సందర్భంగా ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిలకం ఈశ్వరప్రసాద్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కైలాసం యాదవ్, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు చుక్క ధనంజయ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు మునిభాస్కర్‌రాజు, జనసేన జిల్లా నాయకుడు స్వామినాథన్,రిటైర్డ్ టీచర్ చంద్రయ్య, సమరసింహారెడ్డి,వికలాంగుల సంస్థ మండల కమిటీ సభ్యులు, పలువురు వికలాంగులు పాల్గొన్నారు. సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిథులను వికలాంగుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శాలువలు కప్పి సత్కరించారు.

## నింద్ర ఎస్ఐగా మల్లికార్జున్



**నింద్ర, డిసెంబరు 12 ప్రభాతవార్త:** నింద్ర ఎస్ఐ మల్లికార్జున్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందునగరి రూరల్ సీఐ భాస్కర్ వద్ద ట్రైనింగ్ ఎస్ఐగాపని చేస్తూ నింద్ర రెగ్యులర్ ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కాపాడటానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తానన్నారు.

## శ్రీసిటీ పరిశ్రమల సామాజిక బాధ్యత కార్యక్రమాలు



**సత్యవేడు, డిసెంబరు 12 ప్రభాతవార్త:** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపనీస్ కంపెనీస్ గ్రూప్(ఎస్‌జేసీజీ), టీహెచ్‌కే పరిశ్రమల తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత చర్యల్లో భాగంగా శుక్రవారం వేరు వేరు కార్యక్రమాలు నిర్వహించారు. సత్యవేడు మండలం చెరివి, వరదయ్యపాళెం మండలం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జప నీస్ కంపెనీస్ గ్రూప్ రూ.2 లక్షల విలువైన క్రీడా పరికరాలు అందజేసింది. ఇందులో చిన్న పిల్లలు ఆరు బయట ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, స్వింగ్, సీసా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జపనీస్ కంపెనీస్‌గ్రూప్ ప్రతినిధులు తకేషి ఒగావా(మి యామా ఎలక్ట్రిక్ ఇండియా), మగోషి(ఆల్ఫ్సోక్), తోమిటా(ఐసాన్), ఉచిదా(డైకి అల్యూమినియం), కొమొరి(డైకి అల్యూమినియం), రాజీవ్(ఐఎంవోపీ) హాజరై విద్యార్థులను ఉత్సాహపరస్తూ ఆటల్లో పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో ప్రకృతి విపత్తుల సమయాల్లో విద్యుత్ లైట్లకు వినియోగించే రూ.3.5 లక్షల విలువైన 6 మినీ జనరేటర్లను టీహెచ్‌కే పరిశ్రమ జిల్లా అగ్నిమాపక శాఖకు పంపిణీ చేసింది. శ్రీసిటీఫైర్ స్టేషన్ ఆవరణలో టీహెచ్‌కే డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మకొటొసాడో, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ పురుషోత్తమన్ చేతుల మీదుగా జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్యకు జనరేటర్లను లాంఛనంగా అందజేశారు.సత్యవేడు అగ్నిమాపక అధికారి రాజయ్య, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ రమేష్, టీహెచ్‌కే,శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. జపనీస్ కంపెనీస్‌గ్రూప్(ఎస్‌జేసీజీ)టీహెచ్‌కేసీఎస్‌ఆర్‌చర్యలనుశ్రీసిటీడైరెక్టర్(సీఎస్‌ఆర్)నిరీషాసన్నారెడ్డిఅభినందించారు.

## రోడ్ల నిర్మాణంకు రూ.6.79 కోట్లు : ఎమ్మెల్యే

**పుత్తూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** పుత్తూరు మండలంలోని గ్రామీణ రోడ్డు నిర్మాణంకు రూ.6.79 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో, రోడ్డుపై ప్రయాణించే ప్రజలు రోజు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత పాలకులు ఈ రోడ్ల నిర్మాణం గురించి పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఈ సమస్యను ఆ గ్రామాల ప్రజలు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దృష్టికి తీసుకొచ్చారు. పూర్తిగా దెబ్బతిన్న రోడ్లను బాగుపరచిప్రజల కష్టాలు తీరుస్తున్న ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వంకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆధ్యాత్మిక చింతనతో నరకయాతనతో తప్పించుకోవచ్చు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో నరకయాతన నుంచి తప్పించుకోవచ్చునని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్జిద్‌లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరు తన మాట చెల్లుబాటు కావాలని పరితపిస్తారన్నారు. అయితే మన మాట నెగ్గకోవాలనుకునే వారు మనం ఇతరుల మాటను వినాలన్నారు. నేడు సమా జంలో పరిస్థితి గమనిస్తే అంతా మన సొంత నిర్ణయాలే అమలు జరగాలనే దృష్టితోనే సాగుతుందన్నారు.మనం తక్కువ ఎదుటి వారు ఎక్కువ అనే భావం ఉండాలన్నారు.మనం అల్లాహ్ ఆదేశాలను, మహమ్మద్ ప్రవక్త అచరించిన విధానాలను ఆచరించాలన్నారు. మనం నరకయాతన నుంచి తప్పించుకోవాలంటే అలాంటి పనులు చేయాలని సూచించారు.

# తిరుపతి డివిజన్

## రిమ్స్‌లో ఘనంగా నూతన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే



**తిరుపతి విద్య,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** స్థానిక కొండారెడ్డి రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (రిమ్స్) లో నూతన ఎంసిఏ,ఎంబిఎ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ప్రెషర్స్ డే పార్టీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. జె.ప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి వ్యక్తికీ ఆస్తికన్నా చదువేమిన్న అని తెలియజేశారు. అంతేకాకుండా నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ లక్ష ్యం ఉండాలని ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి కావలసిన ఆత్మ విశ్వాసము,పట్టుదల, తగిన ప్రణాళికలతో ముందుకు అడుగులు వేసిన వారే విజేతగా నిలుస్తారని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం వై కొండారెడ్డి, ఆనందరెడ్డి,విజయ్ రెడ్డిలు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ సమవేశంలో ఎంబీఏ, ఎంసిఏ నూతన విద్యార్థులు,సీనియర్ విద్యార్థులు,హెచ్ ఓ డి లు నిరంజన్ రెడ్డి, మధుర,అధ్యాపకులు పాల్గొన్నారు.

## దుబాయ్ క్రిస్మస్ సంబరాలకు ఎలమంచిలికి ఆహ్వానం



**తిరుపతి విద్య,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** యూఏఈ దుబాయ్‌లో జరగనున్న క్రిస్మస్ సంబరాలకు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్‌కు ముఖ్య ప్రసంగీకులుగా ఆహ్వానం అందింది. క్రిస్మస్ కార్యక్రమాల కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం ఈ వివరాలను వెల్లడించారు.డిసెంబర్ 14న యోహోవా షాలోమ్ ప్రార్థన మందిరంలో మహిళల క్రిస్మస్ ఆరాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్ సంపదరావు ఆడిదల, పాస్టర్ నల్లి మోహనరావు వ్యవహరిస్తారు. అనంతరం గ్రాండ్ ఎక్సెల్సియర్ హోటల్‌లో విందు ఏర్పాటు చేస్తున్నారు.అదే రోజు మధ్యాహ్నం కెరీర బిల్డింగ్‌లోని ఫెయిత్‌ఫుల్ గాస్పెల్ కరామ చర్చ్‌లో కూడా డాక్టర్ ప్రవీణ్ ప్రధాన ప్రసంగం ఇవ్వనున్నారని పాస్టర్ సరేలే యేసు, సిస్టర్ మేరీ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని సంగీత సేవ బ్రదర్ ప్రవీణ్ నిర్వహిస్తారు.డిసెంబర్ 12 నుండి 18 వరకు దుబాయ్‌లో పలు క్రైస్తవ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొననున్నట్లు కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ తెలిపారు.

## పచ్చదనం పరిశుభ్రతపై అవగహన కార్యక్రమం



**తిరుపతి విద్య,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఎస్ పిఎంవివిలోని గృహ విజ్ఞాన శాస్త్ర విభాగానికి చెందిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 17,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.శాంతి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చంద్రగిరి మండలంలోని, కొత్త శానంబట్ల గ్రామం లో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.ఇందులో భాగం గా ఐదవ రోజు మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్‌లు బహి రంగ మల మూత్ర విసర్జన,వ్యక్తి గత పరిశుభ్రత,హ్యాండ్ వాష్, సమతుల ఆహారం,పోషక ఆహారాలు గురించి అవగాహన కల్పించారు. .ప్రధాన ఉపాధ్యాయులు టి.నాథముని ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలు గురించి తెలియ చెప్పారు. ఈ కార్యక్రమలో సర్పంచ్ బి. యశోద , పంచాయతీ కార్యదర్శి ఎస్.హరిత, సచివాలయ సిబ్బంది , ఇతర ఉపాధ్యాయులు , గ్రామ ప్రజలు ,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు .

## అధికారుల తీరుపై ఎమ్మెల్యే మండిపాటు



**నారాయణవనం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని భీమునిచెరువు సచివాలయాన్ని, పాఠశాలను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. భీమునిచెరువు గ్రామంలో సత్యవేడు ఎమ్మెల్యే జన్మించడం వల్ల సచివాలయం ఉద్యోగులు, పాఠశాల పనితీరుపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు అవుతున్న సచివాలయాన్ని హాజరుకాకపోవడం పట్ల మండిపడ్డారు. సమయపాలనను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి మిగిలిన సచివాలయాల్లో కూడా వుండవచ్చని భావించారు. ఇది పద్ధతికాదని, ఇకపై సమయ పాలన పాటించి విధులకు హాజరుకావాలన్నారు. అనంతరం జడ్పీ సిఇఓకి ఫిర్యాదు చేశారు. అలాగే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో తాను చదువుకోవడం జరిగిందని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఇఓపిఆర్‌డిడాక్టర్‌వేణయ్య,కార్యదర్శిసుకుమార్,సచివాలయం,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కాల భైరవ గ్రామోత్సవం

**చంద్రగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** తొండవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ ఉగ్రప్రత్యంగిరా పీఠంలో శుక్రవారం పీఠాధిపతి సూరి స్వామి అష్టాష్టక మహా భైరవ యాగం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిథి నక్షత్ర దోష నివారణకు శ్రీఉగ్రప్రత్యంగిరా దేవి అమ్మవారికి ఉదయం అభిషేకం నిర్వహించారు. ఐశ్వర్య దేవతలుగా పిలువబడే 15 తిథుల దేవతలను సేవిస్తూ తిథినిత్య హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం అష్టాష్టక (64) భైరవ కలశ ప్రతిష్ట గావించి గ్రామదేవత అనుజ్ఞ పూజ, సౌభాగ్య ద్రవ్య సమర్పణ గావించారు. అనంతరం కాలభైవర గ్రామోత్సం కన్నుల పండువగా సాగింది, ఈ కార్యక్రమంలో చంద్రగిరి, తిరుపతి, ఢిల్లీ, చిత్తూరు వంటి వేర్వేవేర్వేరు ప్రాంతాలను పెద్ద ఎత్తున ఉభయదారులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## అవగాహన కార్యక్రమాల జాడేది...?

**సత్యవేడు, డిసెంబరు 12 ప్రభాతవార్త:** సత్యవేడు మండలం సర్కిల్ కార్యాలయ పరిధిలో హెల్మెట్ వాడకం తద్వారా వాహన దారులకు ఉపయోగం వంటి విషయాలపై సత్యవేడు సర్కిల్‌లో ఎక్కడ కాని అవగాహన కార్యక్రమాలు లేవు. ఈ నెల 15 నుంచి హెల్మెట్ వాడకం, తద్వారా మాత్రమే పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయడం జరుగుతుంది. ఈ విషయాలపై సత్యవేడు పరిధిలో ఎక్కడ కాని ఇందుకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు చేపట్టేవారు కరువయ్యారు. కొన్ని చోట్ల పోలీసు ఉన్నత అధికారులు వాడవాడలా అవగాహన చేపడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సత్యవేడు పోలీసులు పక్కకు నెట్టేశారు. వారం క్రితం పుదుకుప్పం, నెలల ముందు సత్యవేడు, పేరడం, మదనంబేడు గ్రామాల్లో కూడా దొంగతనాలు మామూలుగా మారిపోయిందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనాఉన్నతఅధికారులుదృష్టిపెట్టి పట్టణ వాసులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.



## 14న అటల్ విగ్రహావిష్కరణ

**రేణిగుంట డిసెంబర్12 ప్రభాతవార్త:** భారతరత్న, మాజీ ప్రధాని, బిజెపి ఆవిష్కర్త అటల్ బిహారీ వాజ్‌పాయ్ విగ్రహ ఆవిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్ పిలుపు నిచ్చారు. రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం నందు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ నెల 14వ తేదీ ఆదివారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి కాంస్య విగ్రహం మండలంలోని మర్రిగుంట జాతీయ రహదారి కూడలి వద్ద ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, బిజెపి యువ నాయకులు రాజా రాయల్, రేణిగుంట పట్టణ బిజెపి అధ్యక్షులు నరేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు .

## అంటు రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి



రేణిగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త: ప్రజలకు అంటు రోగాలు రాకుండా వైద్య శాఖ అధికారులు సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జోన్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్ అన్నారు. రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ల్యాబ్లన్ పరిశీలించి మైక్రోస్కోల పనితీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో జోనల్ మలేరియా ఆఫీస్ ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్య, మలేరియా అధికారి వెంకటయ్య, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు రేణిగుంట ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ కామరాజు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు రేణిగుంట పట్టణంలో పలు వీధుల్లో తిరిగి ప్రజలకు దోమల నివారణకు సూచనలు ఇచ్చారు.

## ఘనంగా రజినీకాంత్ జన్మదిన వేడుకలు



**రేణిగుంట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు సూపర్ స్టార్ రజినీకాంత్ జన్మదిన వేడుకలు రేణిగుంట మండలం వెంకటాపురం నందు శుక్రవారం రజనీ కాంత్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వెంకటాద్రి యాదవ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహిం చారు. ఎంతోమంది అనాథలకు సహాయం చేసే గొప్పవ్యక్తిగా ఆయనన అభివర్ణిం చారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులున్న నటుడు రజనీకాంత్ అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రేణిగుంట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** రేణిగుంట మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. రేణిగుంట మండలం ఎల్లమండ్యం,గాజులమండ్యం, కరకంబాడి, గురవరాజు పల్లె, తూకివాకం, కుర్ర కాలవ సబ్స్టేషన్ల పరిధిలో మెయింటెనెన్స్, విద్యుత్ లైన్ లకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించడం కోసం ఉదయం8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏడి రమేష్ బాబు, అర్బన్ ఏఈ పుణ్యకోటి, రూరల్ ఏఈ హరి తెలిపారు.

## కుప్పంలో అభివృద్ధితో సిఎం చంద్రబాబు చరిత్ర

**- ప్రభుత్వవిప్ కంచర్ల శ్రీకాంత్ - వైఎస్సార్సీ అవాస్తవాలకు ప్రజలే భీత్కరిస్తున్నారు**



కుప్పం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:
ఏడాదిన్నర కాలంలోనే కుప్పంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి సిఎం చంద్రబాబునాయుడు చరిత్ర సృష్టించారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. ఎపిలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో నిర్మిస్తుంటే కుప్పంలో అందుకు వ్యతిరేకంగా 63వేల మంది సంతకాల సేకరణ చేశామని ఎమ్మెల్సీ భరత్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. అసలు కుప్పంలో ఎక్కడా సంతకాల సేకరణ జరిగిందో చెప్పాలన్నారు. పిపిపి విధానంలో వైద్యకళాశాలలు త్వరగా నిరి ్మంచడంతోపాటుపేద విద్యార్థులకు అధికంగా సీట్లు లభిస్తాయన్నారు. వైఎస్సార్సీ చెప్పే అవాస _వాలను ప్రజలే భీత్కరిస్తున్నారన్నారు. వైద్య కళాశాలలపై వైఎస్సా ర్సీ గగ్గోలు పెట్టడందారుణమన్నారు. కుప్పంకు సిఎం చంద్రబాబు కృష్ణాజలాలు తేవడం పట్ల 95.4శాతం మంది ప్రజలు హర్షం తెలిపారన్నారు. వైకాపా వారు కూడా హర్షించడం జరిగిందన్నారు. కుప్పంలో 120 చెరువులకు గాను ఇదివరకే 86 చెరువులు కృష్ణాజలాలతో నిండాయని మరో మూడు నెలల్లోమిగతాచెరువులునిండుతాయన్నారు. సమావేశంలో పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్‌సురేష్‌బాబు,టిటిడి డైరెక్టర్ వైద్యంశాంతారాంరెస్కోఛైర్మన్‌ప్రతాప్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, సుబ్బు, కార్పొరేషన్ డైరెక్టర్లు బాబు, హేమాంబరగౌడు, నేతలు శివకుమార్,విష్ణు, సంతోష్, గిరి,జెఎంసి మురళి పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలను యధావిధిగా నడపాలి : ఎంఈఓ

బాలాయపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ఈనెల 13వ తేదీ రెండో శనివారం అయినా పాఠశాలలను యధావిధిగా నడపాలని ఎంఈఓ నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. అక్టోబర్ నెలలో వచ్చిన తుఫాను కారణంగా పాఠశాలలకు సెలవు ఇచ్చినందున రెండో శనివారం నాడు పాఠశాలలను నిర్వహించాలనితెలిపారు.ఉపాధ్యాయులందరూపాఠశాలలకుయధావిధిగా వెళ్లి తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు నిర్వహించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఫిష్ మార్కెట్‌కు స్థలంను కేటాయించండి

వాకాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అశోక పిల్లర్ సెంటర్ దుగ్గరాజపట్నం వెళ్లే దారి యందు సర్వే నంబర్ 61లో90 సెంట్లు భూమిని ఏఎంసికి, ఫిష్ మార్కెట్‌లకు కేటాయించి ఉన్నా స్థలంలో ఫిష్ మార్కెట్ నిర్మాణానికి స్థలం చూపించాలని శుక్రవారం తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్ లకు మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాకాడు మండలం తూపిలిపాలెం గ్రామానికి చెందిన ఫిష్ కాన్, పట్టుపు ఐక్య సమితి తిరుపతి జిల్లా అధ్యక్షులు జైపాల్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది మత్స్యకారులతో అధికారులను కలిసి త్వరిత గతిన స్థలం కేటాయించాలని కోరారు, ఎంపీడీవో సాయి ప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్‌లు మాట్లాడుతూ సంబంధించినఫిష్‌మార్కెట్‌స్థలంవిషయమైఉన్నతాధికాల్‌దృష్టికితీసుకెళ్తామని మత్స్యకారులకు తెలిపారు.



## కొత్త బోట్లు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

వాకాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త: బంగాళాఖాతం సముద్రంలో మత్స్య కారులు చాపల వేటకి బోట్లో వెళ్ళినప్పుడు కొత్తవారు కనిపించిన వెంటనే సమాచారం తెలియపరచాలని మెరైన్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి మత్స్యకారులకు సూచించారు. శుక్రవారం వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని అంజలాపురం గ్రామంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సముద్రంలో అసాంఘిక కార్యకలాపాలు కనిపించిన, కొత్తవారుతో గొడవ పడకుండా సంబంధించిన బోట్ల వివరాలు తెలుసుకొని వెంటనే సమాచారం తెలియజేయాలని మత్స్యకారులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ సౌమ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్, వివిధ శాఖల సిబ్బంది, మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## కాంస్య విగ్రహం ఆవిష్కరణ గోడపత్రిక విడుదల



తడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి డిసెంబర్ 25 తేదీని పుస్కరించుకొని, ఆయన సుపరిపాలనకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నందు 25 జిల్లాల్లో అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుసారథ్యంలో చేపడుతున్న యాత్రను విజయవంతం చేయాలని తడ మండల బిజెపి అధ్యక్షుడు చిల్లకూరు తేజ రెడ్డి పిలుపునిచ్చారు. వాకాటి నారాయణ రెడ్డి సన్నారెడ్డిదయాకర్‌రెడ్డి సామంచి శ్రీనివాస్ ఆదినారాయణరెడ్డి నేతృత్వంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగానే ఈ సమావేశం లో గోడ పత్రికలు విడుదల చేశారు. బీజేపీజిల్లాకార్యదర్శికృష్ణమూర్తి ,ప్రధాన కార్యదర్శి రమేష్‌ఉపాధ్యక్షులుచెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగినేని మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకారం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సేవకు కట్టుబడి, రైతుల అభ్యున్నతిని ధ్యేయంగా పెట్టుకున్న నాయకుడిగా పేరుగాంచిన రంగినేని చెంచయ్య నాయుడు శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా, అలాగే కమిటీ డైరెక్టర్లుగా సభ్యులతో కలిసి శనివారం ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ యార్డ్‌లో ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా జరుగనుంది. ఇప్పటికే మార్కెట్ యార్డ్ పరిసరాలు వేడుకకు సంబంధించిన ఏర్పాట్లతో సందడి చెంది, రైతులు,కార్యకర్తలు,ప్రజలు ఎంతో ఉత్సా హంతో ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, రాష్ట్ర స్థాయి నేతలు, పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారు. ఆ మేరకు రైతు మార్కెట్ అభివృద్ధి, పారదర్శక పాలన, రైతులకు మెరుగైన సేవలందించడమే తన ప్రధాన లక్ష్యమని చెంచయ్య నాయుడు అన్నారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం కార్యకర్తలు, నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు, రైతులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నట్లు రంగినేని చెంచయ్య నాయుడు గారు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి, రైతు సంక్షేమం, మార్కెట్ నడతలో కొత్త మార్పుల దిశగా ఈ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

## గుడిమల్లం చైర్మెన్‌గా బత్తల గిరినాయుడు



శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని సేవా భాగ్యం రెండవ సారి బత్తల గిరినాయుడుకు దక్కింది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి స్థానిక శాసనసభ్యుడు గుడిమల్లం చైర్మెన్ పగ్గాలను బత్తల గిరినాయుడుకే అని పలు మార్లు ప్రకటించారు.ఈ మేరకుప్రభుత్వానికి జాబితా ఽకూడా అందించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు గిరినాయుడు చైర్మెన్‌గా ఆలయాభివృద్ధికి కృషి చేసారు. ఆలయానికి సంబంధించిన అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించారు.అయితే వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని తుంగలో తొక్కారు. తరువాత ఎన్నికల సమయంలో యువ నాయకుడు నారాలోకేష్ పాదయాత్రలో గిరినాయుడు కీలకంగా వ్యవహారించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎంఎల్‌ఏగా గెలిచిన సుధీర్‌రెడ్డి గిరినాయుడు చైర్మెన్‌గా ప్రకటించారు.ఈ నేపధ్యంలో గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. శుక్రవారం ఊరందూరు గ్రామంలో బత్తల గిరినాయుడు ఎంఎల్‌ఏను కలసి సత్కరించారు.అలాగే ఎంఎల్‌ఏ సత్కరించారు. కాగా సభ్యులుగా బొల్లంపల్లి రాజకుమార్‌నాయుడు, హంస, గీతా, బాబు, ఉష, రేవతి, అరుణ, కిరణ్‌కుమార్, (జనసేన) నిరంజన్(బిజెపి)లను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఈ నెల 14 ఆదివారం ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

## మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు ఆధ్వర్యంలో
## ఉచిత మెగా శిబిరం, క్యాన్సర్ అవగాహన సదస్సు

గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త
ప్రజారోగ్యం పట్ల తమ నిబద్ధతను చాటుతూ, మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరు ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులోని డిఆర్‌డబ్ల్యూ కాలేజీలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, క్యాన్సర్ అవగాహన సదస్సు విశేష స్పందనతో విజయవంతమైంది. ఈ శిబిరంలో గూడూరు, పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని, ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.. ప్రజల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన పట్ల మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని హామీ ఇచ్చారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ పేరిట కార్యక్రమాన్ని రూపొందించి నట్లు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సి న బాధ్యతలో పనిచేయాలని సూచించారు. అవసరమైతే ప్రజలు అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రయత్నించాలని కోరారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు జరగకపోతే ప్రజా సమస్యలు అధికమ య్యాయని, వీటిని అంచలంచెలుగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వ్యక్తి ఇచ్చిన అర్జీపై వ్యక్తిగతంగా దృష్టి సారించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని విజయశ్రీ చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలో వ్యక్తిగత సమస్యలపై అనేక అర్జీలు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేషన్‌కార్డులు, మంచినీటి సమస్య, డ్రైనేజి, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలపై పలువురు ఎమ్మెల్యేకి వినతిపత్రాలు అందజేశారు. మొత్తం 47 వినతిపత్రాలు రాగా, అందులో తహశీల్దార్ కార్యాలయానికి 18, ఎంపిడిఓ కార్యాలయానికి 16, ఇతర శాఖలకు సంబంధించి 13 వినతిపత్రాలు అందాయి.ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్‌ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్,తహశీల్దార్‌గోపీనాథ్‌రెడ్డి,ఎంపిడిఓ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరు విద్యా యవనికపై విజయ కేతనం

**-ర్యాంకుల వేట...విలువల బాటలో,శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్**



చిత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:
చిత్తూరు జిల్లా విద్యా చిత్రపటంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును, చెరగని ముద్రను వేసుకున్న విద్యాసంస్థ "శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్". కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థిలోని సృజనాత్మకతను, క్రీడా స్ఫూర్తిని, నైతిక విలువలను వెలికితీస్తూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా, అంతకంటే మిన్నగా రాణిస్తున్న ఏకైక కళాశాలగా ఇది నిలుస్తోంది. రాబోయే విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కళాశాల సాధించిన విజయాలు, కరస్పాండెంట్ల దూరదృష్టి, మరియు విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలపై విద్యా ప్రభ" అందిస్తున్న ప్రత్యేక విశేష కథనం. భాస్కర్ నాయుడు మరియు మహేంద్ర కుమార్ విజన్ఏ సంస్థ విజయానికైనా బలమైన పునాది దాని నాయకత్వం. శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్ ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణం దాని కరస్పాండెంట్లు భాస్కర్ నాయుడు మరియు మహేంద్ర కుమార్ అవిశ్రాంత కృషి.భాస్కర్ నాయుడు గారి మాటల్లో: "మా లక్ష ్యం కేవలం డాక్టర్లను, ఇంజనీర్లను తయారు చేయడమే కాదు, బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడం. మధ్య తరగతి మరియు సామాన్యులకు కూడా అత్యుత్తమ విద్యను అందుబాటులో ఉంచాలనేదే మా సంకల్పం. ఇక్కడ పనిచేసే అధ్యాపకులుకేవలం పాఠాలు చెప్పేవారు కాదు, మెంటార్లుగా వ్యవహరిస్తారు. 15 నుండి 20 సంవత్సరాల అనుభవం ఉన్న లెక్చరర్లు, ప్రతి కాన్సెప్ట్‌ను విద్యార్థికి అర్థమయ్యేలా విడమరచి చెబుతారన్నారు. నో ఎక్స్‌ట్రా ఫీజు కార్పొరేట్ కళాశాలల పేరుతో లక్షలు గుంజే ఈ రోజుల్లో, ఎటువంటి అదనపు రుసుములు లేకుండా, పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడం భాస్కర్ నాయుడు, మహేంద్ర కుమార్ ఉదార స్వభావానికి నిదర్శనం.

## జనవరి 6నుండి 8 వైకుంఠ దర్శనాలకు స్థానికులకు 25న ఈ డిప్
## -29న టోకెన్లు కేటాయింపు

తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాల్లో స్థానికులకు కల్పించే జనవరి 6,7,8తేదీల దర్శనాలకు సంబంధించి టోకెన్లను ఎలక్ట్రానిక్ డిప్‌విధానంలో బుక్‌చేసుకోవాలని టిటిడి తెలిపింది. ఇందుకు ఈనెల 25వతేదీ నుండి27వరకు లక్కీడిప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఐదువేలమంది భక్తులకు దర్శనాలు లెక్కన తిరుమల,తిరుపతి,చంద్రగిరి,రేణిగుంట వాసులకు ఐదువేల మందికి స్థానికుల కోటాక్రింద కేటాయించనున్నారు. లక్కీడిప్‌లో అదృష్టం వరించిన భక్తులకు ఈనెల 29వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి టోకెన్లు అందుతాయి. ఆన్‌లైన్‌లో కుటుంబసభ్యులకు 1+3 విధానంలో తిరుమల వాసులు 500మంది, మిగిలిన ప్రాంతాల వాసులు 4,500మందికి రోజువారీగా టోకెన్లు కేటాయించనున్నారు. పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఈ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేస్తారు. ఈ టోకెన్లు పొందిన వారిని మాత్రమే వైకుంఠద్వార దర్శనానికి అనుమతిస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా సర్వదర్శనంలో అనుమతిస్తారు. స్థానికుల కోటాక్రింద స్థానిక భక్తులు టిటిడి వెబ్‌సైట్, మొబైల్‌యాప్, వాట్సాప్‌ద్వారా ఈ డిప్‌కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డిప్‌లో ఎంపికైన వారికి 29వతేదీ దర్శన సమాచారాన్ని పంపుతారు. అయితే ఆఫ్‌లైన్‌లో టోకెన్లు విడుదల లేకపోవడంతో సామాన్యభక్తులు నిరాశచెందుతున్నారు.

### గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి - కంకణాల పెంచల్ నాయుడు

గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త
గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి గూడూరు జిల్లా కేంద్రం చేయాలని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నిర్వాహకులు కంకణాల పెంచల్ నాయుడు మాట్లాడుతూ జిల్లా కేంద్రం చేయడానికి గూడూరుకు అన్ని అర్హతలు ఉన్నాయని బ్రిటిష్ కాలంలోనే రెవిన్యూ డివిజన్‌గా పేరు పొందిందని గుర్తు చేశారు. ప్రభుత్వం గూడూరు జిల్లా చేయాలని కోరారు.




### ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త
గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళల్లోఎక్కువగాక్యాన్సర్ సమస్యలు వస్తున్నాయని వీటిని ప్రారంభ దశలోనే తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యపరిస్థితినితెలుసుకొని కావాల్సి న వైద్య సదుపాయాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మెప్మా సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్‌ను ధరించాలి :డిఎస్‌పి గీతా కుమారి

గూడూరు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం గూడూరు రూరల్ పరిధిలోని చిల్లకూరు బైపాస్ సర్కిల్ వద్ద డిఎస్‌పి గీతా కుమారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనంలో హెల్మెట్లు ధరించి పోలీసులు అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి గీతా కుమారి మాట్లాడుతూ హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ గూడూరు రూరల్ పరిధిలోని చిల్లకూరు బైపాస్ సర్కిల్ వద్ద నుండి పట్టణంలోని పాత బస్ స్టాండ్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. . అలాగే ఈనెల 15వ తేదీ నుండి గూడూరు డివిజన్ పరిధిలో నో హెల్మెట్ నో పెట్రోల్ పటిష్టంగా అమలు చేస్తామని, జరిమానాలు విధించడం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ కిషోర్ బాబు అర్బన్ సిఐ శేఖర్ బాబు, రూరల్, టౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ భోగనంజుండేశ్వర స్వామికి రూ.67,872 ఆదాయం

పుంగనూరు రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీ భోగ నంజుండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో మొత్తం67,872 ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ కమలాకర్ తెలిపారు. ఈఓ మాట్లాడుతూ, గత90రోజులుగాభక్తులు హుండీలో సమర్పించిన నగదు, కానుకలను అధికారులు సిబ్బంది భక్తుల సమక్షంలో పూర్తిగా పారదర్శకంగా లెక్కించామని పేర్కొన్నారు.భక్తుల భక్తిశ్రద్ధ వల్ల ఆలయ ఆదాయం స్థిరంగా పెరుగుతూ ఉండటం సంతోషకరమని ఈఓ కమలాకర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం అమూల్యమని,భవిష్యత్తులోమరిన్ని సేవాకార్యక్రమాలనుచేపట్టేందుకు ఈ ఆదాయం ఉపయోగపడుతుందని వెల్లడించారు లెక్కింపు కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శశికుమార్, వెంకటరమణ, అర్చకుడు మంజు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు డివిజన్

## నేడు విద్యుత్ కోత

సూళ్లూరుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:
సూళ్లూరుపేటలోని మన్నేముత్తేరి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇటీవల ఏర్పాటు చేశారు. దీనికి కనెక్షన్లు ఇస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు ఇసుకమిట్ట, కోళ్లమిట్ట, రాఘవయ్యపేట, బాపూజీకాలనీ, కస్వారెడ్డిపాలెం, దేగలపాలెం ప్రాంతాల్లో విద్యుత్ కోత అమల్లో ఉంటుందని విద్యుత్ శాఖ డిఇ ఆర్.శేఖర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యానగర్‌లో రక్తదాన శిబిరం



కోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త: రక్తదానం చేసి గర్భిణులకు ప్లేట్లెట్స్ రక్తం అందించడమే కాకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎంవి రావు ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ అన్నారు. శుక్రవారం కోట మండలం విద్యానగర్‌లో కార్ వాష్ సెంటర్ వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు మెడిపల్స్ రక్తనిధి కేంద్రం సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రక్త నిధి కేంద్రం ఇన్‌ఛార్జ్ ఎం.సురేష్ ప్రారంభించారు. ముందుగా దివంగత ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మిల చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రక్తనిధి కేంద్రం ఎం.సురేష్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు రక్తదానం చేస్తే ఎలాంటి గుండెజబ్బులు, అనారోగ్య సమస్యలు దరి చేరవని చెప్పారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకుడు లీలామోహన్‌కృష్ణ తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా 18 సంవత్సరాల నుంచి అనునిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అనంతరం మెడిపల్స్ రక్తనిధి కేంద్రం ద్వారా రక్తదాతల నుంచి నిర్వాహకులు రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు పండ్లు, బిస్కెట్లు, సర్టిఫికెట్‌తో పాటు ఫ్లాస్కోలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ, ఎన్‌బికెఆర్ కళాశాల ఉద్యోగి వైద్యులు షమీ, రక్తనిధి కేంద్రం సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు

## కొత్తపట్నం పాఠశాలలో ఎంఇఓ తనిఖీ



కోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని కొత్తపట్నం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ మస్తానయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రుచిచూసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎంసి సభ్యులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయుల పనితీరు గురించి చర్చించారు.



## పశు వైద్య శిబిరం విజయవంతం

తడ,డిసెంబర్ 12 ప్రభాతవార: మండలం రామాపురం పంచాయతీ వెంకటాద్రిపాళ్యం గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా పశువుల్లో గర్భకోశ వ్యాధి సంబంధించి ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ టికే శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్రబాబు, వెటర్నరీ అసిస్టెంట్ మైధిలి, ఏ హెచ్ ఏ లు గోపాల్ మిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన



తడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త:
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని హెల్మెట్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలు అరికట్టవచ్చుని తడ ఎస్సై కొండప్ప నాయుడు వారి సిబ్బంది శుక్రవారం పరిశ్రమల కార్మికులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని హెల్మెట్ లేనిదే పెట్రోల్ బంకుల్లో కూడా పెట్రోల్ పట్టరని అవగాహన కల్పించారు. అతివేగంగా వాహనాలు నడపరాదని హెచ్చరించారు.

## శ్రీసిటీ పరిశ్రమల సామాజిక బాధ్యత కార్యక్రమాలు



శ్రీసిటీ,డిసెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపనీస్ కంపెనీస్ గ్రూప్ (ఎస్ జె సి జీ), టి హెచ్ కె పరిశ్రమల తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత చర్యల్లో భాగంగా శుక్రవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. సత్యవేడు మండలం చెరివి, వరదయ్యపాళెం మండలం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జపనీస్ కంపెనీస్ గ్రూప్ రూ. 2 లక్షల విలువైన క్రీడా పరికరాలు అందచేసింది. ప్రకృతి విపత్తుల సమయాల్లో విద్యుత్ లైట్లకు వినియోగించే రూ. 3.5 లక్షల విలువైన 6 మినీ జనరేటర్లను టి హెచ్‌కె పరిశ్రమ జిల్లా అగ్నిమాపకశాఖకు పంపిణీ చేసింది. జపనీస్ కంపెనీస్ గ్రూప్ (ఎస్ జె సి జీ), టిహెచ్‌కె సీఎస్సార్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌలిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఓజిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని కురుగొండ, ఆరిమేనిపాడు, వజ్జావారిపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఇ అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా ఎమ్మెల్యే

వెంకటగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నాయకులు ఏళ్ళ కాంతారావు, మచ్చలు వేణులను పరామర్శించారు. మాజీ సొసైటీ అధ్యక్షులు శ్రీరాములు నాయుడు తండ్రి ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు, అట్టర్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ పట్టణా అధ్యక్షులు ఆనంద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి : ఎస్సీ



వెంకటగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెడతామని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. వెంకటగిరి సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే తిరుపతి జిల్లా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు నమోదు అయిందన్నారు.జిల్లాలోఆరుహైవేలు ఉన్నాయని తెలిపారు. తిరుమలాకు బాడుగ వాహనాల్లో వచ్చే భక్తులు వాహనాలే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాల వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు తెలిపారు.రికార్డులు సక్రమంగా లేవని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. చోరీలు, ఇతరనేరాలపై ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ ఏవి రమణ సిబ్బంది ఉన్నారు.

## తాసిల్దార్ జోక్యంతో దారి వివాదం పరిష్కారం



బాలాయపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త మండలంలోని కయ్యూరు గ్రామానికి చెందిన గోపాల్ నాయుడు, రాఘవేంద్ర మధ్య నెలకొన్న దారి విషయమై తాసిల్దార్ విజయలక్ష్మి జోక్యం చేసుకొని పరిష్కరించారు. ప్రభుత్వ రహదారిలో గోపాల్ నాయుడు గేటు పెట్టి తనను తనను పొలంలోకి వెళ్ళనీకుండా ఇబ్బంది పెడుతున్నట్లు రాఘవేంద్ర తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. రాఘవేంద్ర పిర్యాదు మేరకు తాసిల్దార్ రహదారిని పరిశీలించి ఇరువురు వినియోగించుకోవాలని తెలిపారు. గేటుకు సంబంధించిన తాళం ఇద్దరు దగ్గర ఉంచుకొని ఎవరికి అవసరమైతే వారు తీసుకొని వెళ్లాలని తెలిపారు. తాసిల్దార్ జోకర్ దారి వివాదం పరిష్కారం అయింది. ఆమె వెంట ఆర్ఐ రాఘవేంద్ర శ్రీకాంత్, సర్వేర్ పూజితాలు ఉన్నారు.